భూమి పదాలు

ఆబాదీ, గ్రామ కంఠం, ఆబ్సెంటీ ల్యాండు లార్డు, అడంగళ్ / పహాణీ, అధీనము, అనాదీనము, అడ్వర్స్ పొసెషన్, అగ్రహారం, ఎజన్సీ, అజమాయిషీ, ఎలియనేషన్, అన్యాక్రాంతం, ఆసామీ షిక్మీ, అసైన్‌మెంటు భూమి, అటవీ భూములు, ఎడబ్ల్యూ డి భూములు, అసైన్‌మెంట్, అసైన్‌మెంట్ పట్టా, ఆయకట్టు, బి-మెమో, బంచరాయి, బండోబస్తు, బంజరు, భూమిలేని నిరుపేద, భూయజమాని, బీఘా, బిల్ మక్తా, బోర్డు స్టాండింగు ఆర్డర్లు, చల్కా, చలానా, చిట్టా, చౌఫస్లా, దస్తావేజు, దైగ్లాటు, డ్రైల్యాండు (మెట్టభూమి), ఎందార్సుమెంటు, ఇనాం, ఇజారా, ఫసలీ, ఎఫ్.యమ్.బి / టీపను, గైరాను, గజం, గట్ నెంబరు, గయాళు, గోస్వారా, గోతాన్, గ్రామకంఠం, గుంట, హోమ్‌స్టెడ్, జమాబందీ, ఖరీఫ్, ఖరీజ్ ఖాతా, కాస్రావహాణీ, ఖాతానంబరు, కట్టుబడి, కుష్కి, లావోణీ ,లావణీ పట్టా, మొకాసా, మక్తా, మాన్యం, మేరక, మెట్ట భూమి లేక పుంజ, మ్యూటేషన్, నక్ష, నంజ, పల్లం భూమి, వెట్ ల్యాండు, తరి భూమి, ఓ.ఆర్.సి, 38 – ఇ సర్టిఫికేటు, ఫైసల్ పట్టీ, పంచనామా, పన్ను, పట్టేదారు,పట్టాదారు, పట్వారీ, పోడుసాగు, పోలీసు పటేలు, పోరంబోకు, ఫోతీలెక్క, పట్టాదారుపాసు పుస్తకం, పునాస, రబీ, రైత్వారీ, రిల్వింక్విష్‌మెంటు, ఆర్.ఓ.ఆర్, ఆర్.ఎస్.ఆర్, సాల్, సాదాబైనామా, సాగుదారు, ఆబాదీ, గ్రామ కంఠం, ఆబ్సెంటీ ల్యాండు లార్డు, అడంగళ్ / పహాణీ, అధీనము, అనాదీనము, అడ్వర్స్ పొసెషన్, అగ్రహారం, ఎజన్సీ, అజమాయిషీ, ఎలియనేషన్, అన్యాక్రాంతం, ఆసామీ షిక్మీ, అసైన్‌మెంటు భూమి, అటవీ భూములు, ఎడబ్ల్యూ డి భూములు, అసైన్‌మెంట్, అసైన్‌మెంట్ పట్టా, ఆయకట్టు, బి-మెమో, బంచరాయి, బండోబస్తు, బంజరు, భూమిలేని నిరుపేద, భూయజమాని, బీఘా, బిల్ మక్తా, బోర్డు స్టాండింగు ఆర్డర్లు, చల్కా, చలానా, చిట్టా, చౌఫస్లా, దస్తావేజు, దైగ్లాటు, డ్రైల్యాండు (మెట్టభూమి), ఎందార్సుమెంటు, ఇనాం, ఇజారా, ఫసలీ, ఎఫ్.యమ్.బి / టీపను, గైరాను, గజం, గట్ నెంబరు, గయాళు, గోస్వారా, గోతాన్, గ్రామకంఠం, గుంట, హోమ్‌స్టెడ్, జమాబందీ, ఖరీఫ్, ఖరీజ్ ఖాతా, కాస్రావహాణీ, ఖాతానంబరు, కట్టుబడి, కుష్కి, లావోణీ ,లావణీ పట్టా, మొకాసా, మక్తా, మాన్యం, మేరక, మెట్ట భూమి లేక పుంజ, మ్యూటేషన్, నక్ష, నంజ, పల్లం భూమి, వెట్ ల్యాండు, తరి భూమి, ఓ.ఆర్.సి, 38 – ఇ సర్టిఫికేటు, ఫైసల్ పట్టీ, పంచనామా, పన్ను, పట్టేదారు,పట్టాదారు, పట్వారీ, పోడుసాగు, పోలీసు పటేలు, పోరంబోకు, ఫోతీలెక్క, పట్టాదారుపాసు పుస్తకం, పునాస, రబీ, రైత్వారీ, ఆర్.ఓ.ఆర్, ఆర్.ఎస్.ఆర్, సాల్,

RDI Rural Development Institute
రూరల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్

భూమి పదాలు ఎందుకంటే...

భూ సంబంధిత అంశాలపై సమాచారం, సంబంధిత రెవెన్యూ యంత్రాంగ విధివిధానాలపై, చట్టాలు – నిబంధనల క్రమాలపై కనీస అవగాహన ద్వారా ప్రజలను వారి సమస్యలను అర్థంచేసుకుని, వాటి పరిష్కారానికై ప్రయత్నించగలరని మేము అభిప్రాయపడుతున్నాం. ఈ క్రమంలో రెవెన్యూశాఖలో భూమికి సంబంధించి ఉపయోగించే, వాడే పదజాలాన్ని, వాటి అర్థాన్ని, అవి ఎందుకు వినియోగిస్తారానే సమాచారాన్ని సవివరంగా ఈ కరదీపికలో పొందుపరిచాము. సామాన్యప్రజలకు అర్థం చేసుకోటానికి అంతగా అవకాశంలేని రెవెన్యూ పదాలను సరళీకరించి వాటి అర్థాన్ని తెలియటం అనే అవసరాన్ని గుర్తించి ఈ ప్రయత్నం చేసాము.

1. ఆబాదీ / గ్రామ కంఠం :

గ్రామంలో ప్రజలు నివసించుటకు ఉద్దేశించిన భూమి. గ్రామ ఉమ్మడి స్థలం.

2. ఆబ్సెంటీ ల్యాండు లార్డు :

పరోక్ష భూస్వామి. ఒక గ్రామంలో భూమి ఉండి వేరొకచోట నివశిస్తు భూమిని సొంతంగా సాగుచేయని భూ యజమాని.

3. ఎకరం :

భూమి విస్తీర్ణమునకు కొలమానము. ఒక ఎకరం 4840 చదరపు గజములకు సమానము. 100 సెంట్లు లేదా 40 గుంటలు భూమిని ఒక ఎకరం అంటారు.

4. అడంగళ్ / పహాణీ :

ఒక గ్రామంలోని సాగు భూముల వివరాలు నమోదుచేసే రిజిష్టరు. ఆంధ్రప్రాంతంలో 'అడంగళ్' తెలంగాణా ప్రాంతలో ఫహాణీ అని పిలవబడే ఈ రిజిష్టర్‌ను గ్రామ లెక్క నెంబరు 3 కూడా అంటారు. ఈ రిజిష్టరులో గ్రామంలోని అన్ని భూముల వివరాలు, పట్టాదార్లు, సాగుదార్ల పేర్లు, పంటల వివరాలను ప్రతి సంవత్సరం నమోదు చేస్తారు.

5. ఆధీనము :

ఒక వ్యక్తికి భూమిపై ఉన్న హక్కు, స్వాధీనానుభవం.

6. అనాదీనము :

పూర్వం నుంచి

7. అడ్వర్స్ పొసెషన్ :

ప్రతికూల స్వాధీనం, ప్రతికూల ఆధీనం. వాస్తవంగా భూమిపై హక్కు ఉన్న వ్యక్తి అనుమతి పొందకుండా ఆ భూమిని వాస్తవంగా శాంతియుతంగా, నిరవధికంగా బహిరంగంగా స్వాధీనంలో ఉంచుకుని, దానిపై నియంత్రణాధికారాన్ని కలిగి ఉండటాన్ని అడ్వర్స్ పొసెషన్ అంటారు. ఈ విధంగా పట్టా భూమి 12 సంవత్సరాలు, ప్రభుత్వ భూమిని 30 సంవత్సరాలు స్వాధీనంలో ఉన్నట్లయితే సివిల్ కోర్టు ద్వారా యాజమాన్య హక్కులు పొందవచ్చు.

8. అగ్రహారం :

బ్రాహ్మణులకు శిస్తు లేకుండాగాని, తక్కువ శిస్తుతోకాని గ్రాంటుగా ఇచ్చిన గ్రామం లేదా గ్రామంలోని కొంత భాగం.

9. ఏజన్సీ :

గిరిజనులు నివశించే ప్రాంతం. గిరిజనులు నివసించే ప్రాంతాలను షెడ్యూల్డ్ ప్రాంతాలుగా ప్రకటించే అధికారం రాష్ట్రపతికి ఉంటుంది. ప్రస్తుతం షెడ్యూల్ ప్రాంతాలుగా పిలవబడే ప్రాంతాలనే ఏజన్సీ ప్రాంతాలు అని కూడా అంటారు. ఈ ప్రాంతాలలో ప్రత్యేక పరిపాలనా

యంత్రాంగం ఉంటుంది.

10. అజమాయిషీ :

సరిగా ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయుట. గ్రామ రెవెన్యూ అధికారి భూమికి సంబంధించి నిర్వహించే గ్రామలెక్కలను తనిఖీ చేయడాన్ని ఆజమాయిషీ అంటారు. మండల రెవెన్యు ఇన్‌స్పెక్టర్ గ్రామ రెవెన్యు అధికారి వ్రాసిన గ్రామ లెక్కలలోని వివరాలను గ్రామంలో భూములపై తనిఖీ చేసిన భూములలో కొన్నింటిని తహశీల్దార్ లేదా డిప్యూటీ తహశీల్దారు తనిఖీ చేయ్యాలి. తనిఖీ వివరాలు గ్రామ లెక్క నెం3 లో వ్రాస్తారు. అజమాయిషీ ప్రతి సంవత్సరం నిర్వహించాలి.

11. ఎలియనేషన్ :

భూమి ఏలియనేషన్ అంటే ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వ భూమిని కేటాయించడం. ఎలియనేషన్ వ్యక్తులకుగాని సంస్థకుగాని, స్థానిక సంస్థలకుగాని చేయవచ్చు. ఎలియనేషన్ ఉచితంగా చేయవచ్చు లేదా కొద్దిపాటి రుసుము చెల్లింపుతో కాని చేస్తారు.

12. అన్యాక్రాంతం :

13. ఆసామీ షిక్మీ :

భూయజమానికి పన్ను చెల్లించే నిబంధనపై భూమి కౌలుకు లేదుకొని సాగు చేస్తున్న వ్యక్తి.

14. అసైన్‌మెంటు భూమి:

భూమిలేని నిరుపేదలకు సాగుచేసుకోవడానికిగాని, ఇళ్ళు నిర్మించుకోవడానికి గాని మంజూరు చేసిన ప్రభుత్వ భూమి. అసైన్‌మెంట్ భూమిని వారసత్వంగా అనుభవించాలే కాని ఇతరులకు అమ్మరాదు ఏ విధమైన బదిలీ చేయరాదు.

15. అటవీ భూములు :

ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టం 1967లోని సెక్షన్ (4) ప్రకారం ప్రకటించబడి, తదుపరి సెక్షన్ల ప్రకారం ఆప్రకటిత ప్రాంతంపై ఆధారపడ్డ ప్రజల హక్కులను గుర్తించిన తరువాత సెక్షన్ (15)లో ప్రకటించిన ప్రాంతాలను రిజర్వ్ అడవులు అని పిలుస్తారు. అసలు అడవి అనేది ఈ చట్టంలో కాని, భారత అటవీ చట్టంలో కాని నిర్వచించబడలేదు.

భారత అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం అటవీ భూములు అంటే రక్షిత అడవులు, రిజర్వు అడవులు, అభయారణ్యాలు వర్గీకరింపబడిన అడవులు, సరిహద్దు నిర్ధారించని అడవుల, ప్రస్తుతం ఉన్నా కానీ అంగీకరించబడిన అడవులు (డీమ్డ్ ఫారెస్ట్), జాతీయ పార్కులు వస్తాయి.

16. ఎడబ్ల్యూ డి భూములు :

ఎడబ్ల్యూడి భూములు : శిస్తు నిర్ధారించిన ప్రభుత్వ భూములను శిస్తు

నిర్ధారించిన ప్రభుత్వ భూములు లేదా అసెస్స్‌డ్ వేస్ట్ ల్యాండ్స్ (AW lands) అంటారు. ఎడబ్ల్యూ భూములు మెట్ట భూముల అయితే వాటిని Assossed waste Dy డై ల్యాండ్ భూములు అని అంటారు.

AW భూములను భూమిలేని నిరుపేదలకు అసైన్‌మెంట్ చేయవచ్చు.

17. అసైన్‌మెంట్ :

భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూములను మంజూరు చేయడాన్ని అసైన్ మెంట్ అంటారు.

18. అసైన్‌మెంట్ పట్టా :

భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం భూములను సాగుచేసుకోవడానికి లేదా ఇళ్లు నిర్మించుకోవడానికి ఇచ్చే పట్టా. దీనినే 'డి' ఫారం పట్టా అని, దరఖాస్తు పట్టా అని, డి.కె.టి పట్టా అని, లావణీ పట్టా అని అంటారు.

19. ఆయకట్టు :

ఒక జలాభారము క్రింద సాగు అవుతున్న వ్యవసాయభూమి.

20. బి – మెమో :

ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని సాగుచేసుకుంటున్న వ్యక్తికి శిస్తు చెల్లించమని అదేశిస్తు ఇచ్చే నోటీసు.

21. బంచరాయి :

గ్రామంలో పశువుల మేతకు ఉద్దేశించబడిన ప్రభుత్వ భూమి.

22. బందోబస్తు :

వ్యవసాయ భూముల సర్వే, వర్గీకరణ

23. బంజరు :

ఖాళీగా వ్యర్థంగా వున్న ప్రభుత్వ భూమి.

24. భూమిలేని నిరుపేద :

అసలు భూమి లేకుండా లేదా 21/2 ఎకరాల పల్లం భూమి లేదా 5 ఎకరాల మెట్ట భూమి కంటె తక్కువ భూమి ఉండి సంవత్సరాదాయం పదకొండు వేల రూపాయల కంటే తక్కువ ఉన్నవారు. భూమిలేని నిరుపేదల మాత్రమే ప్రభుత్వ భూమి, అసైన్‌మెంట్ పొందడానికి అర్హులు.

25. భూయజమాని :

భూ యజమాని అంటే భూమి పై శాశ్వతమైన వంశపారం పర్యంగా అనుభవిస్తూ అన్యాక్రాంతం చేసే అధికారం గల వ్యక్తి.

26. బీఘా :

భీఘా అంటే 30 గుంటల భూమి. ఇది 36, 30 చదరపు గజములతో సమానము.

27. బిల్ మక్తా :

సాధారణ శిస్తు కంటే తక్కువ శిస్తు నిర్ణయించబడిన భూమి గాని, గ్రామం గాని.

28. బోర్డు స్టాండింగు ఆర్డర్లు :

రెవెన్యూ పరిపాలనలో విధి విధానాలను సూచిస్తూ అప్పటి బోర్డు ఆఫ్ రెవెన్యూ జారీ చేసినటువంటి ఉత్తర్వులు. ఇవి ఇప్పటికీ అమలులో ఉన్నాయి.

29. చల్కా :

మట్టిలో ఎక్కువ భాగం ఇసుకతో కూడుకుని ఉన్న భూమి.

30. చలానా :

ఇర్సాలు నామా. అనగా గ్రామ లెక్క నంబరు 7 దీనినే చలానా అంటారు. దీని ద్వారానే ప్రభుత్వమునకు చెల్లించ వలసిన భూమి శిస్తు వగైరాలు వసూలుచేసి నిర్ణీత తేదీలలో ప్రభుత్వ ఖజానాకు జమచేస్తారు.

31. చిట్టా :

చిట్టా అనగా రోజువారీ వసూలు తేలియజేయు రిజిష్టరు. గ్రామ లెక్క నెంబరు 6 గా పరిగణింప బడుతుంది. ప్రభుత్వమునకు చెల్లించవలసిన నీటి పన్ను, భూమిశిస్తు వగైరాలు ఆసామి వారిగా వసూలు చేసిన వివరములను ఈ రిజిష్టరులో నమోదు చేయవలసియున్నది.

32. చౌఫస్లా :

పట్టాదారుకున్న భూముల వివరాలు తెలుపు రిజిష్టరు. దీనిలో భూమి వర్గీకరణ, విస్తీర్ణం పట్టాదారు పేరు

ఉంటాయి.

33. దస్తావేజు :

భూమికి సంబంధించిన కొనుగోళ్లు, అమ్మకాలు, ఇతర లావాదేవీలను తెలియజేయు పత్రము. భూమి బదలాయింపు జరిగినప్పుడు, ఈ దస్తావేజును చట్ట పరంగా తప్పక రిజిష్ట్రేషను చేయించుకోవాలి.

34. డైగ్లాటు :

ఆంధ్ర ప్రాంతంలో ప్రతీ గ్రామంలో సర్వే సెటిల్మెంటు కార్యకలాపాలు పూర్తి చేసి ప్రతి గ్రామము నందలి భూముల వివరాలు నమోదు చేశారు. ఇందులో అన్ని రకముల భూముల యొక్క సర్వే నెంబర్లు, వాటి విస్తీర్ణములు, అవి సర్కారా, ఇనాంభూములా, మాగాణీయా, మెట్ట భూములా, వాటి వర్గీకరణ, శిస్తు మొదలగు వివరాలుంటాయి. ఈ రిజిష్టరు, ఆంగ్లంలోను, తెలుగులోను వ్రాసినారు కావున డైగ్లాటు అంటారు. దీనినే శాశ్వత "ఎ" రిజిష్టరుగా పరిగణిస్తారు. ఈ రిజిష్టరు మిగిలిన గ్రామ లెక్కలన్నింటికి మూలస్థంభం వంటిది.

35. డ్రైల్యాండు (మెట్టభూమి) :

ప్రతీ గ్రామంలో సర్వే సెటిల్‌మెంటు కార్యకలాపాలు పూర్తి చేసిన తరువాత పట్టాభూములను రెండు తరగతులుగా వర్గీకరించారు. ప్రభుత్వ జలాధారముల నుండి వ్యవసాయము కొరకు నీరు సరఫరా చేస్తే వాటిని పల్లం
భూములుగాను, అలా నీరు సరఫరా కాకుండా సాగుచేయబడు భూములను మెట్ట భూములంటారు. వీటిలో మెట్ట పంటలు పండించవచ్చును. ఇవి చాలా వరకు వర్షాధారములు.

36. ఎండార్సుమెంటు :

గ్రామంలోని ప్రజలు, ప్రభుత్వాధికారులకు ఎదైనా దరఖాస్తు దాఖలు చేసుకుంటే దానిపై నిర్ణయం తీసుకొని ఆ నిర్ణయాన్ని తేలియజేయు విధానము.

37. ఇనాం :

ప్రభుత్వం, రాజులు, జాగీర్దార్లు, జమీందార్లు మొదలగువారు దానం లేదా గ్రాంటుగా ఇచ్చిన భూమి. సాధారణంగా గ్రామంలో వివిధ సేవలందించినందుకుగాని, ప్రతిభావంతులైన కళాకారులకు కవులు, రచయితలకు, సంగీత విద్వాంసులు, నటులు, చిత్రకారులు మొదలగువారికి, వారి ప్రతిభాపాటవాలను గుర్తిస్తూ భూములు గ్రాంటు రూపంలో లేదా దానంగా ఇవ్వడం జరిగింది. ఈ విధంగా

ఇవ్వబడిన భూములనే ఇనాం భూములంటారు.

38. ఇజారా :

ప్రభుత్వానికి చెందిన బంజరుభూములను వ్యవసాయమునకుగాని, నివాసముండడానికిగాని కొంత నిర్దిష్టమైన పన్ను చెల్లించు పద్ధతిపై లీజుకిచ్చుట.

39. ఫసలీ :

ఫసలీ అంటే ప్రతీ సంవత్సరం జూలై 1 వ తేదీ నుండి మరుసటి సంవత్సరం జూన్ 30వ తేదీవరకున్న 12
నెలలు కాలం. దీనిని పంటకాలమును బట్టి రూపొందించారు. ఈ పధము మొఘలు చక్రవర్తుల కాలం నుండి వాడుకలో ఉంది.

40. ఎఫ్.యమ్.బి /టీపను :

ఇది గ్రామ రెవిన్యూ రికార్డులలో ఒకటి. ఇందులో గ్రామంలోనున్న అన్ని సర్వే నంబర్ల పటములుండును, వాటి నిర్దిష్ట కొలతలు కూడా ఉంటాయి. ఈ వివరాలలో ఉన్న రిజిష్టరు. దీనినే ఆంధ్రప్రాంతంలో ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్ (ఎఫ్ ఎమ్.బి) అని, తెలంగాణా ప్రాంతంలో టీపన్ అని పిలుస్తారు.

41. గైరాను :

గ్రామంలో పశువుల మేత కోసం ప్రత్యేకించబడిన ప్రభుత్వభూమి.

42. గజం :

గజం అంటే మూడు అడుగులు, 4840 చదరపు గజములు ఒక ఎకరం అవుతుంది.

43. గట్ నేంబరు :

సాగు భూమిని నిరుపయోగంగా వదలి పెట్టినది. దీనిని బీడు భూమి అని కూడా అంటారు.

44. గయాళు :

సాగుకు పనికి వచ్చి పట్టా యివ్వదగు ప్రభుత్వ భూమి.

45. గోస్వారా :

గ్రామరెవిన్యూ లెక్క యొక్క అబస్ట్రాక్టు.

46. గోతాన్ :

గ్రామంలో పశువుల నిలిచి యుండుటకు ప్రత్యేకింపబడిన ప్రభుత్వభూమి.

47. గ్రామకంఠం :

గ్రామంలో ప్రజలు నివాసముండుటకు నిర్దేశించబడిన ప్రభుత్వ భూమి.

48. గుంట :

ఇది తెలంగాణా ప్రాంతంలో ఉపయోగించు భూమి కొలమానము. ఒక గుంట అంటే 121చదరపు గజములు. 40 గుంటలు ఒక ఎకరం అవుతుంది.

49. హిస్సాదారు :

భూమిలో హక్కుకలిగిన భాగస్వామి.

50. హోమ్‌స్టెడ్ :

హోమ్ స్టెడ్ అంటే గ్రామంలో భూమిలేని రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తి పనులవారు, యితరులకు సంబంధించిన భూములపై, తేది 14-8-1975 నాటికి భూములపై, నివాసం ఎర్పరుచుకున్న స్థలం.

51. ఐ.యఫ్.ఆర్ :

అంటే ఇనాం ఫెయిరు రిజిష్టరు ఇది బ్రిటిష్‌వారి కాలం లో ఆంధ్రప్రాంతంలో ఇనాములుగా గ్రాంటు చేసిన భూములన్నింటిని పరిగణనలోనికి తీసుకొని వాటి వివరములన్నింటిని ఒక రిజిష్టరు రూపంలో వ్రాయడం జరిగింది. ఆంధ్రప్రాంతంలో ఏదైనా భూమిని ఇనాం భూమిగా గుర్తించడానికి ఇది మూలాధారం.

52. జమాబందీ :

జమాబందీ అంటే ప్రభుత్వమునకు రావలసిన భూమి పన్ను, నీటి

పన్ను, ఇతర బకాయిలు సక్రమంగా లెక్కగట్టుట రెవిన్యూ లెక్కలలోనికి తీసుకురాబడినవా లేదా, అని నిర్ధారించుటకు చేపట్టు గ్రామ, మండల రెవిన్యూ లేక్కల విస్తృత తనిఖీ. ఈ ప్రక్రియ ద్వారా గ్రామంలో ప్రభుత్వానికి రావలసిన మొత్తం డిమాండు నిర్ధారింపబడుతుంది.అంతే గాకుండా, మండల స్థాయి రెవిన్యూ అధికారులందరు వారు నిర్వర్తించవలసిన విధులు సక్రమంగా నిర్వర్తిస్తున్నారో లేదోనని పరిశీలించుటకు ఉపయోగపడును, దీనివలన ముఖ్యంగా రైతులకు తమ సాధకబాధకాలు
రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించుకోడానికి దోహదపడుతుంది. జమాబందీ సంవత్సరమునకొకసారి, జిల్లా కలెక్టరు, జాయింటు కలెక్టరు, జిల్లా రెవిన్యూ అధికారి ఇతర డిప్యూటీ కలెక్టర్లు నిర్వహిస్తారు.

53. కబ్జా :

కబ్జా అంటే ఆక్రమణ. ఆక్రమణ పట్టాభూమి కావచ్చును లేక ప్రభుత్వ భూమి కావచ్చును.

54. కరణం :

ఆంధ్రప్రాంతంలో గ్రామోద్యోగుల వ్యవస్థ అమలులోనున్నప్పుడు ఒక్కొక్క గ్రామానికి ఇద్దరు గ్రామాధికారులుండేవారు అనగా కరణం మరియు

మునసబు, కరణం, గ్రామంలోనున్న భూములను తనిఖీ చేసి ఆక్రమణలు, అనుభవం, పంటల వివరాలు సేకరించి గ్రామలెక్కలలో నమోదు చేస్తారు. గ్రామ లెక్కలను నిర్వహిస్తారు.

55. ఖరీఫ్

సంవత్సరంలో జూలై మాసం నుండి సెప్టెంబరు మాసం వరకు ఉన్నటువంటి పంట సీజను.

56. ఖరీజ్ ఖాతా: పట్టాదారు శిస్తు కట్టలేకనో మరొక కారణం వలననో వదలి వేసిన భూమి. అటువంటి భూమి ప్రభుత్వ పరమవుతుంది.

57. కాస్రాపహాణీ :

ఫారం 1లో భూములకు సంబంధించిన వివరములు అనగా సర్వే నెంబరు విస్తీర్ణము, పన్ను, భూమి స్వభావము, పట్టాదారు పేరు, సాగుబడి వివరములు మొదలగునవి తెలిపే రికార్డు. ఇదివరకు తెలంగాణా ప్రాంతంలో
దీనిని హక్కుల రికార్డుగా పరిగణించేవారు.

58. ఖాతానంబరు :

గ్రామంలోనున్న పట్టాదార్ల పేర్లన్నీ వరుసగా అక్షర క్రమంలో తయారు చేసి వరుసగా నంబర్లు
కేటాయిస్తారు. ఆనంబరునే ఖాతా నంబరు అంటారు. ఆ ఖాతా

నంబరు నందు ఖాతాదారుకున్న భూముల వివరాలన్నీ తెలుసుకోవచ్చును.

59. కట్టుబడి :

జమీందార్లు వారి దగ్గర పనిచేస్తున్న సైనిక సిబ్బందికి, ఆంతరంగిక పనివారలకు వారు అందించే సెవలకుగాను కొంతపన్ను కట్టు నిబంధనపై కేటాయించబడిన భూముల కేటాయింపు ప్రక్రియను కట్టుబడి అంటారు.

60. కౌలు :

గ్రామంలో ఒక రైతు వేరొకరికి చెందిన భూమిని చట్టబద్దంగా పరస్పర అంగీకారంపై కొంత పన్ను చెల్లింపు
పద్ధతిపైన మరికొన్ని నిబంధనలపై లీజుకు తీసుకుని సాగుబడు చేయు ప్రక్రియకౌలుదారుల రక్షణకై ఆంధ్రప్రాంతంలోను తెలంగాణ ప్రాంతంలోను వేర్వేరు చట్టాలు చేయబడినవి.

61. కుష్కి :

మెట్టభూమి.

62. లావోణీ ,లావోణీ పట్టా :

తెలంగాణా ప్రాంతంలో ఇదివరలో లావోణీ నిబంధనలు (రూల్స్) రూపొందించినారు. వాటి ప్రకారం ప్రభుత్వ భూములు వేలం వేసి

వేలంలో భూములు కొనుక్కున్న వారికి లావోణీ పట్టాలు యిచ్చియున్నారు. అట్టి భూములను అన్యాక్రాంతముచేయరాదని నిబంధన ఉండేదికాదు. అట్లాగనే కొన్ని ప్రభుత్వ భూములను భూమిలేని పేద వారికి కూడా లావోణీ పట్టా ద్వారా భూమి అసైన్‌మెంటు చేసెడివారు. దరిమిలా అనగా 1958వ సంవత్సరంనుండి లావోణి రూల్సు రద్దు కాబడినవి. కాని ఇప్పటికీ కూడా తెలంగాణా ప్రాంతంలో ప్రభుత్వ భూమి అసైన్‌మెంటు చేసి "డి" ఫారం పట్టా యిచ్చిన సందర్భాలలో కూడా లావోణీ పట్టా అనే పదం వాడుకలోనున్నది.

63. మొకాసా :

అంటే ఒక వ్యక్తి కొంతభూమిగాని, ఒక గ్రామంగాని, అసలు రెండు లేకుండ గాని, తక్కువ రెండుపైగాని, సేవలు అందించే నిబంధనపై గ్రాంటు చేసిన భూమి.

64. మక్తా :

ఒక వ్యక్తికి నిర్ణీతమైన పన్ను అనగాభూమి శిస్తుకు సంబంధం లేకుండా చెల్లించు పద్ధతిపై కేటాయించిన భూమి.

65. మాన్యం :

భారతదేశంలో పూర్వకాలం హిందూ మహారాజులు, పూర్తిగా పన్ను

లేకుండా గాని లేదా కొద్దిపాటి పన్ను చెల్లించు పద్ధతిపై, ప్రభుత్వానికి సేవలందించినందుకు గాని, దేవాలయాలు, ధార్మికసంస్థలు నిర్వహించచుటకు గాని కేటాయించిన భూములు, తర్వాత మహమ్మదీయుల పరిపాలనా కాలంలో వీటినే "ఇనాము" లని అంటున్నారు.

66. మేరక, మెట్ట భూమి లేక పుంజ:

సెటిల్ మెంటు జరిగిన తరువాత భూములను వర్గీకరించడమైనది. భూములను ప్రాధమికంగా రెండు రకాలుగా చేసారు, అందులో కొంచం ఎత్తు ప్రదేశంలో ఉండి సాగు చేసుకోవడానికి నీటి సదుపాయం లేని భూములను మెఱక, మెట్ట భూములు అంటారు. ఇవి వర్షాధార భూములు.

67. మ్యూటేషన్ :

పట్టా భూములపై వారసత్వం వలన గానీ, భాగ పంపకాల వలన గానీ, వీలునామా ద్వారా గాని, దాన పట్టా వలన గాని కోర్టు డిక్రీ వలన గాని ప్రభుత్వ భూమిని భూమి లేని పేదలకు అసైన్‌మెంట్ వలన గాని, యాజమాన్యపు హక్కులలో మార్పు జరిగినప్పుడు భూమి రికార్డులలో మార్పు చేయవలసి యుండును. అట్టి మార్పులు చేయు ప్రక్రియనే మ్యూటేషను అంటారు. ఈ భూమి రికార్డులలో ఈ మార్పులన్నింటిని

ఆర్.ఒ.ఆర్. చట్టం క్రిందనే చేయబడతాయి.

68. నక్ష :

నక్షా అంటే గ్రామ పటం అని అర్థము. గ్రామంలోని భూములను మొత్తం చూపించేదే గ్రామ పటం. దీనిలో గ్రామంలోని మొత్తం భూములు మాత్రమే కాకుండా గ్రామ కంఠాలు, రోడ్లు, కాలువలు, చెఱువులు, శ్మశానాలు మొదలగునవి కూడా తెలుసుకోవచ్చును. ఇది గ్రామ రెవెన్యూ అధికారి, మండల సర్వేయరు, సర్వే అసిస్టెంటు డైరెక్టరు వద్ద వుంటుంది. ఇది గ్రామంలోని భూములను గుర్తించడానికి ఉపయోగ పడుతుంది.

69. నంజ, పల్లం భూమి, వెట్ ల్యాండు, తరి భూమి :

సెటిల్ మెంటు జరిగిన తరువాత గ్రామంలోని పట్టా భూములను ప్రాధమికంగా రెండు తరగతులుగా విభజించారు. అందులో నంజ, వెట్ ల్యాండు, తరి భూమి లేక పల్లం భూమి ఒకటి ఈ భూమికి ప్రభుత్వ
జలాధారముల నుండి పల్ల పంటలు అనగా వరి మొదలగునవి సాగు చెయ్యడానికి నీరు సరఫరా అవుతుంది.

70. ఓ.ఆర్.సి 38 – ఇసర్టిఫికెట్

ఒ.ఆర్.సి అంటే ఆక్యుపెన్సీ రైట్స్ సర్టిఫికేట్. తెలంగాణా ప్రాంతంలో

ఇనాములు రద్దు కాబడిన తరువాత, ఇనాం దార్లకు, శాశ్వత కౌలు దార్లకు, రక్షిత కౌలు దార్లకు, ఇతర కౌలుదార్లకు ఇనాం రద్దు కాబడిన తేదీకి ముందు పన్నెండు సంవత్సరాలపై బడి అనుభావం ఉన్న వారికి (కబీజ్-ఎ-కడీమ్) వారి స్వాధీనానుభవంలో వున్న రద్దు కాబడిన ఇనాం భూమికి కొన్ని పరిమితులకు లోబడి భూమి శిస్తు కొన్ని రెట్లు పైకం చెల్లించు షరతుల మీద యిచ్చే హక్కు పత్రం. దీని వలన వీరందరికి భూమి పై సర్వ హక్కులూ ఏర్పడతాయి. దీనిని ఫారం 38-ఇలో ఇస్తారు కనుక 38-ఇ సర్టిఫికెట్ అని కూడా అంటారు.

71. ఫైసల్ పట్టీ :

ప్రతి రెవెన్యూ గ్రామం తాలుకు భూమి శిస్తు, నీటి పన్ను, ఇతర పన్నులు నిర్ధారిస్తూ తయారు చేసిన గ్రామ లెక్కల సంపుటి. దీనిని జమాబందీ సమయంలో జమాబందీ నిర్వహించు అధికారి ఆమోదిస్తారు.

72. పంచనామా :

ఏదైనా భూమి వివాదం ఏర్పడినప్పుడుగాని, భూమి స్వాధీన పరుచుకొన్నప్పుడు గాని, అప్పగించేటప్పుడు గాని, సంబంధిత భూమి వద్దనే సంబంధిత వ్యక్తులు, ఇతర గ్రామస్తుల సమక్షంలోనే విచారణచేయు ప్రక్రియ. ఆ పత్రం పై సంబంధిత వ్యక్తులతో పాటుగా

పంచ్‌ల సంతకాలు కూడా తీసుకోవాలి.

73. పన్ను :

ప్రభుత్వానికి చెల్లించవలసిన భూమి శిస్తు, నీటి పన్ను, ఇతర పన్నులు.

74. పట్టేదారు,పట్టాదారు :

అంటే ప్రభుత్వం క్రింద ఒక పట్టా ద్వారా భూమి పొందియుండి భూమి శిస్తు, నీటి పన్ను మొదలగునవి చెల్లించు బాధ్యత కలిగి యుండే పద్ధతిన భూమి రికార్డులలో పేరు నమోదు కాబడి ఉన్నవ్యక్తి.

75. పట్వారీ :

తెలంగాణా ప్రాంతంలో గ్రామాధి కారుల వ్యవస్థ అమలులో వున్నప్పుడున్న గ్రామాధి కారులో ఒకడు. గ్రామంలో నున్న అన్ని రకముల భూములను అజమాయిషీ చేసి, భూ స్వాధీన వివరములను, పంటల సాగు, అంచనాలను తయారు చేస్తూ, గ్రామ రెవెన్యూ రికార్డులను నిర్వహించె వారు.

76. పోడుసాగు :

షెడ్యూల్డు తెగలవారు, కొండవాలు ప్రాంతాలలో అడవిని చెక్కి దహన పరచి, ఆ బూడిదను ఎరువుగా ఉపయోగిస్తూ చేసే వ్యవసాయ విధానం.

77. పోలీసు పటేలు :

పూర్వం తెలంగాణా ప్రాంతంలో గ్రామాధికారుల వ్యవస్థ అమలులోనున్నప్పుడు, పటేలు, పట్వారీ అను ఇద్దరు గ్రామాధికారులుండేవారు, పోలీసు పటేలు అంటే గ్రామంలో శాంతి భద్రతలు పరి రక్షించే గ్రామాధికారి.

78. పోరంబోకు :

భూములన్నీ ప్రాధమికంగా పోరంబోకులు, బంజరుభూములు, పట్టాభూములుగా విభజింపబడ్డాయి. అందులో పోరంబోకులు, బంజరుభూములు ప్రభుత్వానికి చెందినవి. రహదారులు, చెరువులు, కాలువులు, నదులు, కొండలు, స్మశానవాటికలు మొదలగు ప్రజల అవసరాలకు ఉపయోగపడు భూములను పోరంబోకు భూములంటారు. వీటి వివరములు గ్రామ లెక్క నెంబరు 1 లో ఉంటాయి.

79. ఫోతీలెక్క :

ఇదివరలో ఆంధ్రాప్రాంతంలో ఒక పట్టాదారు చనిపోయినప్పుడు అతనికి సంబంధించిన భూముల పైనున్న హక్కులను అతని వారసులకు బదలాయించు ప్రక్రియను తెలుపు లెక్క. ఇప్పుడు అటువంటి బదలాయింపులన్నీ ఆర్.ఒ.ఆర్ చట్టం క్రిందనే చేయ బడుతున్నాయి.

80. పట్టాదారుపాసు పుస్తకం

సంబంధిత పట్టా భూమిపై భూయజమానికి, అనుభదారుకు, కౌలుదారుకు ఉన్న హక్కులను తేలియజేయు పుస్తకము, దీనిని ఆర్. ఓ.ఆర్ చట్టం క్రింద సమగ్రంగా విచారణచేసి సంబంధిత తహశీల్దారు జారీ చేస్తారు.

81. పునాస :

ఖరీఫు సీజనులో అనగా జూలై నుండి సెప్టెంబరు నేలలో విత్తే మెట్టపంటలు.

82. రబీ :

అక్టోబరు నుండి మార్చి మాసం వరకు వచ్చే పంట సీజను.

83. రైత్వారీ భూమి / జిరాయితీ :

అంటే భూమి శిస్తు చెల్లించు నిబంధనపై తిన్నగా ప్రభుత్వ యజమాన్యం క్రిందనున్నటువంటి పట్టా భూమి. దీనినే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో జిరాయితీ భూమి అని కూడా అంటారు. ఈ తరగతి క్రింద సర్వే సెటిల్‌మెంటు జరిగిన తరువాత రైత్వారీ భూములుగా వర్గీకరింప బడినది. ఎస్టేట్లు, ఇనాములు రద్దు అయిన తరువాత పట్టా / ఓ.ఆర్.సి పొందిన భూములు, తెలంగాణ ప్రాంతంలో జాగీరులు రద్దు కాబడిన తరువాత ఖాల్సా దీవానీ భూములుగా మారినవి, ఇతర ఖాల్సా / దీవానీ భూములు కూడా వస్తాయి.

84. రాస్తా :

గ్రామంలో ప్రజలరాక పోకలకు ఉద్దేశించబడిన పోరంబోకుభూమి. ఇది ప్రభుత్వ అధీనంలో వుంటుంది.

85. రిజిష్ట్రేషను :

ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ప్రోపర్టీ చట్టం రిజిష్ట్రేను 100 చట్టం క్రింద వంద రూపాయల కంటే ఎక్కువ విలువగల ఎదైనా భూమిగాని, ఇతర ఆస్తిగాని ఇతరులకు బదిలీ చేస్తే ఆ బదిలీ తప్పక రిజిష్టరు చేయవలసి వుంటుంది. దీనినే రిజిష్ట్రేషను అంటారు.

86. రిల్వింక్విష్‌మెంటు :

రైతుకు తనకున్న ఎదైనా భూమి సాగుకు పనికిరానప్పుడుగాని, భూమిపై విధింపబడిన శిస్తు కట్టలేని పరిస్థితులలోగాని, ప్రజా ప్రయోజనానికి ఆవసరమైనప్పుడుగాని ప్రభుత్వమునకు వదలిపెట్టుట. దీనినే తెలంగాణా ప్రాంతంలో ఖరీజ్ ఖాతా అంటారు.

87. ఆర్.ఓ.ఆర్ :

గ్రామంలోని పట్టా భూములపై భూ యజమానులకు, పట్టాదారులకు, అనుభవదార్లకు, కౌలుదార్లు మొదలగువారికున్న హక్కులను తేలియజేయు ప్రక్రియను R.O.R అంటారు. దీనికి సంబంధించిన చట్టాన్ని 1971 సంవత్సరంలో తీసుకురావడమైనది.

88. ఆర్.ఎస్.ఆర్ :

అంటే రీసెటిల్‌మెంటు రిజిష్టరు ఆంధ్రప్రాంతంలో సర్వేసెటిల్‌మెంటు కార్యకలాపాలు పూర్తిచేసిన మీదట బ్రిటీష్ కాలంలో దీనిని తయారు చేశారు. ఇది మిగతా గ్రామ రెవిన్యూ లెక్కలన్నింటికి మూలస్తంభం లాంటిది. దీనిలో రేవిన్యూ గ్రామంకు సంబంధించిన భూముల వివరాలు అనగా సర్వే నెంబర్లు, వాటి విస్తీర్ణములు , అవి సర్కారు భూములా, ఇనాంభూములా, మాగాణీయా, మెట్టా, ప్రభుత్వ భూములా, ఆయా భూముల తాలూకు క్లాసు, సార్టు, తరం, భూమిశిస్తు, నీటిపన్ను, మాగాణీ భూములైతే ఏ జాలాధారము క్రిందనున్నవి మొదలగు వివరాలుంటాయి.

89 సాల్ :

అంటే సంవత్సరం అని అర్థము. భూములకు సంబందించినంత వరకు సంవత్సరమంటే ఫసలీ సంవత్సరమని చెప్ప వచ్చును. అనగా జూలై 1 వ తేది నుండి మరుసటి సంవత్సరము జూన్ 30 వరకున్న 12 నెలల కాలము.

90. సాదాబైనామా :

రైతులు తమ పట్టా భూములను కొనునప్పుడు రిజిష్టర్డు దస్తావేజు మూలకంగా కాకుండా సాదా తెల్ల కాగితం ద్వారా గాని, సేలుడీడుద్వారాగాని, మౌఖికంగా గాని భూమి బదలాయింపు జరుగు ప్రక్రియ. వీటిని క్రమబద్ధీకరించుటకు ఆర్.ఓ.ఆర్ చట్టంలో సెక్షను

5–ఎ, రూలు 22 ద్వారా వీలు కలుగజేశారు.

91. సాగుదారు :

గ్రామంలో గల భూమిని పట్టాదారు గాని, అనుభవదారు గాని, కౌలుదారుగా గాని సాగుచేయు వ్యక్తి.

92. సీలింగు భూమి :

సీలింగు చట్టం క్రింద పరిమితికి మించి వ్యవసాయ భూములున్న వారి వద్ద నుండి మిగులు భూమిని ప్రభుత్వం వారు తీసుకునే భూములు. వీటిని భూమిలేని పేదవారికి మంజూరు చేస్తారు.

93. సెంటు :

ఇది ఆంధ్రాప్రాంతంలో భూమి కొలమానంగా వాడబడుతుంది. 100 సెంట్లు ఒక ఎకరం అవుతుంది.

94. సేత్వార్ :

సర్వే సెటిల్‌మెంట్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత తెలంగాణా ప్రాంతంలో శాశ్వత రిజిష్టరు తయారు చేయటమయినది. ఆంధ్రా ప్రాంతంలో ఇటువంటి రికార్డులను డైగ్లాట్ లేదా ఆర్.ఎస్.ఆర్ అందురు. దీనిలో సర్వే నంబరు వారి అన్ని రకముల భూముల వివరాలు, వాటి వర్గీకరణ, విస్తీర్ణములు, భూమి రకం, శిస్తు మొదలగు

వివరాలు ఉంటాయి. దీనిని అదారంగా చేసుకునే మిగిలిన భూమి రికార్డులు తయారు చేస్తారు.

95. శిఖమ్ :

శిఖమ్ అంటే ముంపు ప్రభుత్వ భూమి లేదా చెరువు. ఈ భూమిని ఆక్రమించుట అభ్యంతరకరం.

96. శివాయి జమాదారు :

ఏదైనా ప్రభుత్వ భూమిని అసైన్‌మెంట్ చేసే సందర్భంలో ఆ భూమిని అసైన్‌మెంట్ చేయు ప్రతిపాదనకు ముందు ఒక ఫసలీ కాలం నుండి నిరంతరంగా అనుభవిస్తున్న వ్యక్తి. అసైన్‌మెంట్ చేసేటప్పుడు వీరికి ప్రాధాన్యం ఇస్తారు.

97. సర్వే :

సర్వే అంటే ఎదైనా ఒక విషయం గురించి అధ్యయనం చేయుట. భూములకు సంబంధించి సర్వే అంటే ఆ భూములపై శిస్తు విధించు నిమిత్తం భూములను కొలిచి వాటి విస్తీర్ణం కనుగొనటం. ఇది సెటిల్‌మెంట్‌తో అనుబంధమైన ప్రక్రియ. భూమి సర్వే 2 రకాలు: (1) టోపో గ్రాఫికల్ సర్వే : థియోడలైట్ అనే యంత్రంతో గ్రామాల భాహ్య సరిహద్దులను కొలుచుట. ఈ ప్రక్రియను సర్వే అఫ్ ఇండియా వారు నిర్వహిస్తారు. (2) కెడష్ట్రల్ సర్వే : ప్రతి పట్టాదారుకు సంబంధించిన

భూముల హద్దులను విస్తీర్ణంను తెలుసుకోవడం. ఈ ప్రక్రియను రాష్ట్ర సర్వే శాఖ వారు నిర్వహిస్తారు.

98. వసూలు పట్టి :

పట్టాదారు వారిగా శిస్తు చెల్లింపు తెలియజేయు రిజిష్టరు. దీనిలో ఆంధ్రాప్రాంతంలో భాకీ జాబితా అంటారు. దీని అధారంతో శిస్తు వసూలు చేస్తారు.

99. తరము :

సెటిల్‌మెంట్ నిర్వహణలో ఇది ఒక భాగం. సెటిల్‌మెంట్ చేసేటప్పుడు భూములన్నింటిని వాటి మెకానికల్ కాంపోజిషన్‌ను బట్టి వివిధ తరగతులుగా విభజిస్తారు. కెమికల్ కాంపోజిషన్‌ను బట్టి తిరిగి గ్రేడులుగా విడదీస్తారు. పంట దిగుబడి సామర్థ్యంను బట్టి భూములన్నింటిన మరలా తరములుగా విడదీస్తారు. ఈ పద్ధతి ఆంధ్రా ప్రాంతంలో వాడుకలో ఉంది.

100. గ్రామ రెవెన్యూ లెక్కలు :

గ్రామాలలో అన్ని రకముల భూములను సర్వేచేసి, శిస్తు నిర్ణయించి, హక్కు అనుభవాలను నిర్ధారించి తయారుచేసిన శాశ్వత రెవెన్యూ రికార్డుల అధారముగా చేసి భూమి శిస్తు, ఇతర పన్నులను వసూలు చేయటానికి గాను గ్రామ రెవెన్యూ లెక్కలు తయారు చేయబడ్డాయి.

ఇందులో భూమి స్వభావం, వర్గీకరణ, హక్కు, అనుభావాలు, పంటల వివరములు, పంటల దిగుబడి మొదలగు వివరాలు ఉంటాయి. వీటి వలన భూమిపై హక్కులను, అనుభవాలను, పంట దిగుబడులను తెలుసుకోవచ్చు. ప్రతి గ్రామంలో భూమికి సంబంధించిన 11 గ్రామ లెక్కల రిజిష్టర్లు ఉంటాయి. వీటిని గ్రామ రెవెన్యూ అధికారి నిర్వహిస్తారు.

చేతిలో పట్టా, స్వాధీనంలో భూమి, రెవెన్యూ రికార్డులలో పేరు ఉంటేనే భూమిపై పూర్తి హక్కులు ఉన్నట్లు...

RDI
Rural Development Institute

రూరల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్

12-13-484/9/ఎ, మొదటి అంతస్తు, నాగార్జున నగర్ కాలనీ, తార్నాక, హైదరాబాదు-500 017.
ఫోన్: 040-40204103, ఫ్యాక్స్: 040-40123049
www.rdi-india.org